మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 04-11-2025 | సంపుటి : 14 | సంచిక :148 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 04-11-2025 | Volume :14 | Issue:148 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




# చేవెళ్ల రోడ్డు ప్రమాదం..

## మృతదేహాలకి పోస్టుమార్టం పూర్తి.. బంధువులకు అప్పగింత

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఇవాళ(సోమవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తెలంగాణ ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు.. తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

# కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారు..

**నాగర్ కర్నూల్ జిల్లా, నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదు.. గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్



నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరు..

2 లో

## కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ను ప్రశంసించిన సీఎం




**హైదరాబాద్, నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** ఐసీసీ మహిళల ప్రపంచకప్-2025 ఫైనల్‌లో చారిత్రక విజయం సాధించిన భారత మహిళల క్రికెట్ జట్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దక్షిణా ఫ్రికాతో జరిగిన ఉత్కంఠభరితమైన తుది పోరులో అద్భుత ప్రదర్శన కనబరిచి, ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత క్రీడా కారిణులు ప్రదర్శించిన మొక్కవోని పట్టుదల, ధైర్యసాహసాలు, అంకితభావం ప్రశంసనీయమని కొనియాడారు. జట్టును ముందుండి నడిపించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వ పటిమను, ఫైనల్‌లో జట్టు కనబరిచిన అత్యుత్తమ ప్రదర్శనను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.''ఈ విజయంతో దశాబ్దాల కల నెరవేరింది. భారత మహిళా జట్టు సాధించిన ఈ అద్భుతమైన ఘనతకు యావత్ దేశం గర్విస్తోంది. మన క్రీడాకారిణులు ప్రదర్శించిన పోరాట పటిమ, క్రీడా స్ఫూర్తి దేశ వ్యాప్తంగా వర్ధమాన క్రికెటర్లకు గొప్ప ఆదర్శంగా నిలుస్తుంది'' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇదే ఉత్సాహం, ఐక్యత, ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తులో మన జట్టు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు భారత మహిళల జట్టుకు, బీసీసీఐకి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేవెళ్ల ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**చేవెళ్ల, నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు మృతి చెందారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు. క్షతగాత్రులకు రూ.2లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో రాజకీయాలు మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించామని చెప్పారు. చేవెళ్లలోనే అన్ని మృతదేహాలకు పోస్ట్‌మార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ



ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం.. సీఎం రేవంత్ ఆదేశాలు..

**రంగారెడ్డి: నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్? రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు

2 లో



# నవంబర్ 14 రాహుల్, లాలూ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్ : అమిత్ షా

**నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** మహాగర్ బంధన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్? షా. నవంబర్ 14న బిహార్‌లో మరోసారి ఎన్డీఏ గెలుస్తుందన్న ఆయన, లాలు ప్రసాద్, రాహుల్ గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని జోస్యం చెప్పారు. నాయకత్వలేమితో పాటు విధానపర నిర్ణయాలు తీసుకోవడంలో క్లారిటీ లేదని దుయ్యబట్టారు. ఎన్డీఏ ఐక్యంగా ఉందన్న ఆయన, కూటమిని

2 లో



# చేవెళ్ల ఘటన.. సంతాపం ప్రకటించిన కేసీఆర్, కేటీఆర్, కవిత



**చేవెళ్ల, నవంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించా రు. మరణించిన వారి కుటుం బాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్

30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి.తెలంగాణకు రికార్డు..

ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా..

తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం.. సీఎం రేవంత్ ఆదేశాలు..


ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు.బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్?కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు.ఈ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## నవంబర్ 14 రాహుల్, లాలూ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్ : అమిత్ షా

మహాభారతంలోని పంచ పాండవులతో పోల్చారు. బిహార్‌లో సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢి నుంచి అయోధ్యకు వందే భారత్ రైలును ప్రారంభిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు.

"సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢి నుంచి అయోధ్య వరకూ వందే భారత్ రైలును ప్రారంభిస్తాం. అప్పుడు అయోధ్యకు వచ్చేవారు సీతామఢికి కూడా వస్తారు. తద్వారా బిహార్ పర్యాటకానికి చాలా లాభం కలుగుతుంది. పునౌర ధామ్ బాగా అభివృద్ధి చెందడానికి కారణంగా అవుతుంది. బిహార్ ఎన్నికలు ముగిశాక ఏం అవుతుందో తెలుసా. నా మాటలు గుర్తుపెట్టుకోండి. నవంబర్ 14న 12గంటలకు బ్యాలెట్ బాక్స్‌లు తెరుస్తారు. 1గంటలకు వరకూ లాలు ప్రసాద్, రాహుల్‌గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకపోతాయి. బిహార్?లో ఎన్డీఏ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. మహాగఠ్?బంధన్?కు నాయకత్వంతో పాటు విధానపర నిర్ణయాల్లో క్లారిటీ లేదు. వారికి కనీసం ఏ స్థానంలో ఎవరు పోటీ చేస్తున్నారో కూడా తెలియదు. మరోవైపు ఎన్డీఏలోని ఐదు పార్టీలు పంచ పాండవుల్లా ఐక్యంగా ఉన్నారు. కలిసికట్టుగా బిహార్?లోని 243 స్థానాల్లో పోటీ చేస్తున్నాం."బిహార్‌లో వరదలను అరికట్టేందుకు 11వేల కోట్లతో పనులు చేపట్టామని అమిత్ షా తెలిపారు. సోనబర్షా నాన్‌పుర్‌లో 505 కోట్లతో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని వివరించారు. మిథిలాంఛల్‌కు నాలెడ్జ్ హబ్ వస్తుందన్నారు. డిఫెన్స్ కారిడార్‌తోపాటు బిహార్‌లోని పలు జిల్లాల్లో %మీావీజు% పరిశ్రమలు నిర్మిస్తామని షా పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ పాలనలో బిహార్ మొత్తం కుంభకోణాలతో నిండి పోయిందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, నీతీశ్‌కుమార్ నేతృత్వంలో మాత్రమే బిహార్ అభివృద్ధి చెందుతోందని అమిత్ షా వెల్లడించారు.

## ఇల్లు కాగితాలు ఇప్పించాలని కలెక్టర్ కు వినతి



**నమస్తే హైదరాబాద్):** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కు బషీరుద్దీన్ తండ్రి భాష మియా గ్రామం అన్నవర్తి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1978 సంవత్సరం 100 గజాల ప్రభుత్వ స్థలాన్ని, ఇంటి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ యొక్క ఇంటి స్థలంలో గృహ నిర్మాణానికి హౌసింగ్ బోర్డ్ నుండి రుణం తీసుకోవడం జరిగింది అందుకు స్థల ధ్రువపత్రాలను హౌసింగ్ బోర్డ్ నుంచి తాకట్టు పెట్టడం జరిగింది. కావున పలుమార్లు ఆర్డీవో ఎమ్మార్వో ని ఈ సమస్యపై పలుమార్లు తెలిపిన పరిష్కారం రావడం లేదు అందుకు సోమవారం కలెక్టర్ వినతి పత్రం అందజేసి మా యొక్క నివాస దృవపత్రమును హౌసింగ్ బోర్డ్ నుండి విడిపించి ఇప్పించగలరని మనవి.

# ధర్మసాగర్ మండలంలో వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

### రైతులను పరామర్శించిన డా. తాటికొండ రాజయ్య



**నమస్తే హైదరాబాద్ అక్టోబర్ 3, (ధర్మసాగర్):** ధర్మసాగర్ మండలం నారాయణగిరి, ముప్పారం గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్



ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య నష్టపోయిన పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన నారాయణగిరి గ్రామానికి చెందిన రైతులు బుయ్య గారడీ, మీస ప్రవీణ్ లు వర్షాల కారణంగా పాడి ఆవులను కోల్పోయిన విషయాన్ని తెలుసుకుని వారిని ప్రత్యక్షంగా కలసి పరామర్శించారు. బాధిత రైతులకు ధైర్యం చెప్పిన డా. రాజయ్య ప్రభుత్వం తగిన సాయం అందించాలనే అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# పేదల పక్షాన పోరాడేది మాస్ లైన్ పార్టీ.

**కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య 49వ వర్ధంతి సభ.**

**సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో ఏడుగురు చేరిక.ల**

**- కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి**

**తిరుమలగిరి, నవంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి )**కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిస్తూ పేదల పక్షాన పోరాడేది మాస్ లైన్ పార్టీ అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు.కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య 49వ వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి పట్టణంలోని కొత్త మున్సిపాలిటి ఎదురుగా రామనర్సయ్య స్తూప నిర్మాణ స్థలంలో మాస్ లైన్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ 1976 ఎమర్జెన్సీ కాలంలో నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం పొట్ల రామ నరసయ్యను చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ చేసి నేటికీ 49 సంవత్సరాలు అయిందని అన్నారు. ఆయన ఎర్రజెండా రూపంలో అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్నాడని అన్నారు. రామ నరసయ్య ఆశయాలను ఆలోచన విధానాలను ప్రజల్లోకి విస్తరింపజేసి పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కోసం, విద్యా వైద్యం ఉచితంగా అందడం కోసం, అనునిత్యం ప్రజా సమస్యలను ఎజెండాగా తీసుకొని పేద ప్రజల కోసం అలుపెరగని పోరాటాలు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ చేస్తుందని అన్నారు.సభలో ఈటూర్,మాచిరెడ్డిపల్లి,గుండెపురి గ్రామాల నుండి ఈదుల రవి,ఎం.జానీ, తాడోజు వెంకన్న, ఏల యాదగిరి, ఏల రాజు, బండారు




సుదర్శన్,బండారు నర్సయ్య లకు పార్టీ జిల్లా కార్యదర్శి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్యా, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, జర్నలిస్ట్ వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ, ఈదుల యాదగిరి, కందుకూరి రవి, జానీ బేగం, దాసరి లక్ష్మీ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు ప్రతివారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

### - హబ్సిగూడ డివిజన్ విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్. ఈ. ప్రతిమ షోమే




**ఉప్పల్, నవంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** వినియోగదారుల సమస్యలు పరిష్కరించి మెరుగైన విద్యుత్ అందించేందుకు ప్రతి వారం మూడు రోజులపాటు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హబ్సిగూడ డివిజన్ విద్యుత్ శాఖ ఎస్. ఈ. ప్రతిమ సోమే పేర్కొన్నారు. ఉప్పల్ లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ హబ్సిగూడ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ ప్రతిమ షోమే ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సోమవారం ఉప్పల్ లోని ఎస్. ఈ. కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారుల సమస్యలపై పిర్యాదులు తీసుకొని, సమస్యల పరిష్కారం చేయుటయే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కావడంతో ఈ కార్యక్రమంలో వినియోగ దారులు పాల్గొని, వారి ప్రాంతంలోని విద్యుత్ సమస్యలను తెలియజేశారని తెలిపారు. వచ్చిన సమస్యలలో ఎక్కువగా కొత్త పోల్స్ వేయాలని వైర్లు వేలాడుతున్నాయని, ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు నిర్మించాలని ఫిర్యాదులు అందాయన్నారు.ఈ కార్యక్రమమే కాదు ప్రతి మంగళ వారం, గురువారం, శనివారం ప్రజాబాటలో ఉదయ 8నుండి 11గంటల వరకు పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉంటామని వివరించారు.ప్రజా బాటలో వినియోగ దారులు వారి సమస్యలను తెలియచేయవచ్చని వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగ దారుల నుండి 23పిర్యాదులో వచ్చాయని సమస్యలను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని




వెల్లడించారు. మా డిపార్ట్మెంట్ లో అన్ని స్థాయిల ఉద్యోగుల ఫోన్ నెంబర్ లు మార్చబడ్డాయని, కొత్త నంబర్లను వినియోగ దారులు తీసుకోవాలనితీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆయా సర్కిల్ లకు చెందిన నెంబర్ ను మీ కాలనీలో వాట్సప్ గ్రూప్ లలో నంబర్ యాడ్ చేస్తే సమస్యకు త్వరగా తెలుస్తుస్తాయని ప్రజలతో మా సిబ్బందికి సంబంధాలు మెరుగుపడితాయని అభిప్రాయపడ్డారు.క్వాలిటీ పవర్ ఇవ్వడమే ముఖ్య ఉద్దేశ్యమని వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి, సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆనంద్ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, కావేరి నగర్ గణేష్ నగర్ కాలనీ, సీతారామ కాలనీ, రామంతపూర్ శ్రీనగర్ కాలనీ, శాంతినగర్ కాలనీ, ఉప్పల్ సాయిబాబా కాలనీ, అన్నపూర్ణ కాలనీ తదితర ప్రాంతాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ ఫిర్యాదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ కె. సుబ్బారావు, డి. ఈ. టెక్నికల్ కే సూర్యనారాయణ, ఉప్పల్ ఏ. డి. ఈ రవీందర్, హబ్సిగూడ ఏ.డి.ఈ. దశరథ్, ఉప్పల్ ఏ.ఈ. కిరణ్ కుమార్ రెడ్డి, చిలుకా నగర్ ఏ.ఈ. వినయ్ కుమార్ రెడ్డి, రామంతపూర్ ఏ.ఈ. లావణ్య ల తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్ లో కార్తీక మాస వన సమారాధన మహోత్సవం...



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందా నగర్ డివిజన్ పరిధిలోని కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీలో జరిగిన కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసానికి ఉన్న పవిత్రతను, వన సమారాధన కార్యక్రమాల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ తరహా సంస్కృతి, సంప్రదాయాలను జాగృతం చేయడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం మియాపూర్ డివిజన్ పరిధిలోని టీజిఎస్పీడీసీఎల్ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ సేవల కోసం తమ వద్దకు వచ్చే వినియోగదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. విద్యుత్ కోతలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని అన్నారు.డివిజన్ లోని పలు కాలనీలలో విద్యుత్ సరఫరా, కొత్త లైన్ ల ఏర్పాటు, కొత్తగా ఏర్పాటు చేయాల్సిన ట్రాన్స్ ఫార్మర్ ల సంఖ్యను పెంచాలని, వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,విద్యుత్ అధికారులు ఎస్ఈ రవికుమార్,డీఈ జనప్రియ,ఏడీఈ హరికృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా కన్నుల పండుగగా జరిగిన శ్రీ సిద్ధి బుద్ధి సహి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం





**ఉప్పల్,నవంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మొదటగా దీపారాధనతో ప్రారంభమై, శ్రీ సిద్ధి బుద్ధి సహి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవంలో అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రాభిశేకం, భస్మ లింగార్చన, అదేవిధంగా మహా మంగళ హారతులు ఇవ్వడం జరిగింది. అనంతరం పిల్ల, పెద్దల భక్తి గీతాలతో పరమశివుని భక్తి లీలామాయలో భక్తులు మునిగి తేలియాడారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# నవీన్ యాదవ్ గెలుపు కోసం పరమేశ్వర్ రెడ్డి ప్రచారం





**జూబ్లీహిల్స్, నవంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ తదితర ప్రాంతాల్లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని పరమేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అన్ని సర్వేలు నవీన్ యాదవ్ గెలుపుకి మొగ్గు చూపు అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నవీన్ యాదవ్ గెలుపుతో గ్రేటర్ హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీకి కొత్త శకం ప్రారంభమవుతుందని వెల్లడించారు. తాను చేస్తున్న ప్రసారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్. సి. సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ ,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్,జమీలా బేగం,పర్వతాలు,నూతుల కంటి రాజు,ముత్యాల బాబు,బాలరాజ్ ఫసి దుద్దీన్,మనోహర్,ఉపేందర్ రెడ్డి,జానీ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం



**నమస్తే హైదరాబాద్):** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం మల్లు శంకరాచారి,, పరిపూర్ణ చారి, లు వినతి పత్రం అందజేసి తమ సమస్యలను గుర్తు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు మేము అనగా చింతపల్లి మండలం కుర్రోడు గ్రామం నల్గొండ జిల్లా. మల్లోజ్ విష్ణుమూర్తి తండ్రి సంజీవ 1972 సంవత్సర లావణ్య పట్టా కలదు అట్టి సర్వేనెంబర్ 467/3 2002 వరకు మా నాన్నగారి పేరు విష్ణుమూర్తి పహాని లో పేరు కలదు . కానీ2003 నుంచి మా ఊరు గ్రామస్తుడైన చిరుమామిళ్ల సత్యనారాయణ తండ్రి పాపయ్య అప్పటినుంచి ఇప్పటివరకు పహానిలో పేరు వస్తుంది కావాలని కొందరు ప్రమేయము తో మామిళ్ళ సత్యనారాయణ మా నాన్న పేరును పహాని లలో పేరు తీసేసి వారు పేరు పెట్టుకున్నారు. కావున దీనిపై విచారించి చర్యలు తీసుకోగలరని మనవి మరియు కావున మాపై దయ తలచి పలుమార్లు ఆర్డిఓ, ఎమ్మార్వో కు ఈ సమస్య పై వివరించిన ఇప్పటివరకు సమస్య లభించలేదు కలెక్టర్ తక్షణమే న్యాయవిచరణ చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# నల్గొండలో టి ఎన్ లేడీస్ టైలర్, మెహందీ డిజైన్ షాపు ప్రారంభం - మహమ్మద్ ఖాసీం మొద్దీన్



**నమస్తే హైదరాబాద్):** నల్గొండ పట్టణంలో మిర్యాలగూడ రోడ్ డైట్ కాలేజీ ఎదురుగా సోమవారం మహమ్మద్ ఖాసీం మొద్దీన్ టిఎన్ లేడీస్ టైలర్, మెహందీ డిజైన్,, షాపును ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ రోడ్డులో గల ఎలాంటి టైలర్ షాపు లేనందువలన నూతనంగా సోమవారం టి ఎన్ లేడీస్ టైలర్ మరియు మెహందీ డిజైన్ షాపుని ని ప్రారంభించడం జరిగింది. ప్రత్యేకమైన డిజైన్లతో, బోటిక్, బ్లౌజులను,, పికో ఫాల్స్,మొదలగు ట్రెడిషనల్, సాంప్రదాయ దుస్తులను ప్రత్యేకంగా కుట్టబడునని మరియు మెహందీ డిజైన్,, పెండ్లిలకు,, మరియు ఇతర శుభకార్యాలకు,, మెహందీ చేయబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబరు :

# కోర్టుకు హాజరుకాని ఇద్దరు వ్యక్తులు సూర్యాపేట సబ్ జైలుకు తరలింపు



**తిరుమలగిరి నవంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** ఓ కేసులో కోర్టు కు హాజరు కానీ ఇద్దరి వ్యక్తులిని సబ్ - జైలు సూర్యాపేట కు తరలించిన తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తొండ గ్రామానికి చెందిన వేల్పుగొండ చిన్న ఎల్లయ్య, తిరుమలగిరి మున్సిపాలిటీ చెందిన పర్వతగిరి రాజులు గత కొంతకాలంగా ఓ కేసులో కోర్టుకు హాజరుకానందున, వారి మీద తుంగతుర్తి కోర్టులో నాన్ బెయిల బుల్ వారంటూ జారి అయినది.అట్టి ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని కోర్టు లో హాజరుపరచగా తుంగతుర్తి జడ్జి గౌస్ పాషా ఉత్తర్వుల మేరకు సూర్యాపేట సబ్ జైలుకు పంపనైనది అని తిరుమలగిరి ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# ఎంజాయ్ ల పేరుతో గంజాయి తాగొద్దు సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్



**తిరుమలగిరి నవంబర్ 3 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు మద్దిరాల మండలం గుమ్మడేల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు ఐ తల్లిదండ్రులకు భారం కావద్దు బ్రతుకు గమ్యం వైపు ఉండాలని మాట్లాడినారు అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా మద్యపాన నిషేధం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. టీం లీడర్ పల్లెల లక్ష్మణ్.కళాబృందం సభ్యులు. గంటా బిక్షపతి. గడ్డం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ.కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఉపాధి మార్గాల ను ఎంచుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూ నగర్ బస్తీ దావఖాన లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలను ఎంచుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బ్యూటిషన్ శిక్షణ నేర్చుకునే మహిళలకు తన వంతు సహకారం ఎల్లపుడు అందిస్తానని హామీ ఇచ్చారు.బస్తీ దవఖానాలోని పై ఫ్లోర్ లో బ్యూటిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు వెసులుబాటు కల్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి జన శిక్షణ సంస్థాన్ వారు శిక్షణ పొందే మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాంమోహన్ రెడ్డి, ప్రోగ్రామ్ అసోసియేట్ స్వప్న రెడ్డి, వహీద్, టీచర్ ఇర్ఫాన, తన్వీర్ బేగం, మహేందర్ సింగ్, జగదీశ్, సర్వేష్ కుమార్, షబాజ్, సంపత్, జన శిక్షణా సంస్థాన్ సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గండమ్మ అమ్మవారి ఆలయ గోపురం,కలశ ప్రతిష్ట మహోత్సవం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ రాజీవ్ నగర్‌లో శ్రీశ్రీశ్రీ గండమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా నిర్మించిన గోపురం, కలశ ప్రతిష్ఠ సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిరియాల ప్రీతం, మిరియాల యామిని దివ్య దంపతులు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచ ద్రవ్య ప్రసనం, హెూమాలు, కలశ స్థాపన, పూర్ణకుంభాభిషేకం విశిష్ట పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,చందానగర్ డివిజన్ ప్రజలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ సమన్వయ కమిటీ సభ్యురాలుగా ఉప్పల్ కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి నియామకం



**ఉప్పల్, నవంబర్ 3( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కోసం "సమన్వయ కమిటీని ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నియమించారు. నగర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తో పాటు 16 మందిని నియమించారు అందులో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డికి చోటు దక్కింది. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సమన్వయ కమిటీ సూచిస్తుందని వెల్లడించారు. నగరంలో నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ పార్టీకి మలుపుగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రచారం విశుద్ధంగా కొనసాగుతుందని వెల్లడించారు. నవీన్ యాదవ్ పై బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తప్పుడు ప్రచారం చేయడానికి ఆమె అభ్యంత వ్యక్తం చేశారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ జన్మదిన వేడుకలు.

**బిజెపి పార్టీ నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు.**





**నమస్తే హైదరాబాద్** కోదాడలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తమ నివాసంలో తన సోదరుడు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు పార్టీ నాయకులు స్థానిక మిత్రులు, యువకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, కటుకోజు నాగేంద్రచారి, వంగాల పిచ్చయ్య, నల్లా నాగేశ్వరరావు, గజ్జి రామమూర్తి, సుంకర లింగారెడ్డి, మారుతి కొండయ్య, భాగ్యరాజ్, సాయి, వెంకట్, రమేష్ తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 9న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ విజయవంతం చేయాలి..

**నమస్తే హైదరాబాద్ :** వనపర్తి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ సమావేశము ఈరోజు వనపర్తి పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవంబర్ 9 వ తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి .ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండం హాజరవుతున్నారు. ఇందులో ముఖ్యమైన డిమాండు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడము మరియు సమాన పనికి సమాన వేతనము అవుట్సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయడం ఉద్యోగ భద్రత కల్పించడం తదితర డిమాండ్లపై ఈ సభను నిర్వహిస్తున్నాము కనుక వనపర్తి జిల్లాలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను,బలాన్ని కనపర్చాలని చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ధర్మ, రఘు,



తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి అరికట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా..

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ..**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్..**





**నమస్తే హైదరాబాద్ :** భారత కమ్యూనిస్టు పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్నటువంటి అకాల వర్షాలకు ప్రజలు రోగాల బారిన పడి ప్రభుత్వాసుపత్రిలకు వస్తే అక్కడ ఉన్న వైద్య సిబ్బంది మందులు లేవని టెస్టులు, స్కానింగులు బయటి ప్రైవేట్ ల్యాబ్ లకు రెఫర్ చేస్తూ రోగులను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ప్రభుత్వాసుపత్రిలో సరైన వసతులు లేక స్పెషలిస్ట్ డాక్టర్లు లేక ప్రజలు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే ప్రైవేట్ హాస్పిటల్ యజమానులు సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ వంటి పేర్లు పెట్టి రోగుల నుంచి టెస్టులు స్కానింగ్ ల పేరిట వేలకు వేలుగా ఫీజులు వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తూ ప్రజల యొక్క అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని ఆసుపత్రులు వ్యాపార నిలయాలుగా జిల్లా కేంద్రంలో మారాయని ఇలాంటి పరిస్థితిని వెంటనే చక్కదిద్ది ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యాన్ని సిబ్బందిని నియమించి ప్రజలను ఆదుకోవాలని అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రుల యొక్క దోపిడీని అరికట్టడానికి జిల్లా యంత్రాంగం ప్రైవేటు ఆస్పత్రులను సందర్శించి వారు టెస్టులు స్కానింగ్ ల పేరుట వసూలు చేస్తున్నటువంటి దోపిడిని అరికట్టాలని ప్రభుత్వా నిబంధనలకు అనుగుణంగా డాక్టర్ ఫీజు టెస్టులు స్కానింగ్ ఫీజులను ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా చూడాలని అదేవిధంగా కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ పర్మిషన్ ఒకరి పేరు మీద అక్కడ ట్రీట్మెంట్ చేసే డాక్టరు ఎంబిబిఎస్ అర్హత లేకుండా ఆర్ఎంపి డాక్టర్లే వైద్యులుగా చలామణి అవుతున్నారా ఇలాంటి వాటిని డీఎంహెచ్వో తక్షణమే ప్రైవేటు హాస్పిటల్స్ తనిఖీ చేసి నివారించాలని వారి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని ఏవో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, విజయుడు, యేసయ్య, జిల్లా సమితి సభ్యులు కృష్ణాజి,బొల్లెద్దుల శ్రీనివాస్, రవీందర్, తుమ్మల శివుడు, బండి లక్ష్మీపతి, మారేడు శివశంకర్, మల్లయ్య, కిరణ్ కుమార్, దేశమోని అంజి,ప్రేమ్ కుమార్, గోపాల్, కురుమయ్య, శివ కృష్ణ, శివ శంకర్, సి విజయుడు, చెన్నయ్య, గొర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

**శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్ 9వ షెడ్యూల్ చేర్చాలి**

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 3,4 బిల్లులను రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ చేస్తూ బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు డిమాండ్ చేశారు. సోమవారం బీసీల రిజర్వేషన్ అంశంపై చిలుకూరు తహసిల్దార్ ధ్రువ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టు, కమిషన్లు, బోర్డులు, సలహా మండల్ లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, తగు ప్రాతినిధ్యం, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని నమ్ముతున్నట్లు రాములు అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో అమర గాని లింగరాజు, దుగ్గెబోయిన రామకృష్ణ, అల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# మెంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం

## కోత దశలో నేలకొరిగిన వరి పొలాలు

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోనిరాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా చిలుకూరు మండలంలో ఈదురు గాలులు తుఫాను కారణంగా కింద పడిపోయిన వరి పొలాలను సిపిఐ చిలుకూరు మండల బృందం వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ఆరుగాలం పండించి కష్టపడి పనిచేసే కొన్ని వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో నష్ట పోయిన రైతులను ఏకం చేసి పాలక ప్రభుత్వాలపై పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు , పిల్లుట్ల కనకయ్య , మండవ అచ్చయ్య , కట్టెకోల నాగేశ్వర రావు , మౌలానా , కొండ వీరస్వామి, సిద్దెల మనోహర్ , నందిగామ సైదులు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బాబు జగ్జీవన్ రామ్ పార్క్‌లో అభివృద్ధి శూన్యం వెంటనే నిధులు కేటాయించాలని మహమ్మద్ ముజాహిద్ డిమాండ్



**నమస్తే హైదరాబాద్** కోరుట్ల మున్సిపాలిటీకి తాజాగా వచ్చిన 18 కోట్ల రూపాయల నిధుల్లో నుండి బాబు జగ్జీవన్ రామ్ పార్క్ అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలని సమాజ్ వాది పార్టీ స్టేట్ సెక్రటరీ మరియు యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడాతూ పట్టణ ప్రజలు కుటుంబాలతో కలిసి విశ్రాంతి తీసుకునే ప్రదేశంగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ పార్క్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని పార్క్‌లో లైటింగ్, బెంచీలు, ట్రాక్, పిల్లల ఆటవస్తువులు వంటి ప్రాథమిక వసతులు లేక దాదాపు లక్ష మంది జనాభా కలిగిన కోరుట్ల లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులు ప్రజల అభివృద్ధికే వినియోగించాలి. మున్సిపాలిటీకి వచ్చిన 18 కోట్లు ఎక్కడ వినియోగిస్తోందన్నది పారదర్శకంగా ప్రజలకు తెలుపాలి. అందులో భాగంగా ఈ పార్క్ అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించాలని మేము బలంగా డిమాండ్ చేస్తున్నామని ముజాహిద్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, టిడబ్ల్యుజెఎ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్, శనిగారపు రాజేష్. మాదిగ సంఘం పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ లు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ అభివృద్ధిలో పార్క్‌లు కీలక పాత్ర వహిస్తాయని. వాటిని నిర్లక్ష్యం చేయడం ప్రజల ఆరోగ్య సామాజిక హక్కులకు విరుద్ధమని తెలిపారు. ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు భారీగా పంట నష్టం...



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ తుఫాన్ వర్ష వల్ల పత్తి నష్టం. వరి పంట నష్టం. భారీగా వాటిల్లింది. వర్షాలకు తడిసి ముద్దయి నేలకొరిగింది

భారీ నష్టం వాటిల్లింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటన చేసింది రైతులను ఆదుకుంటామని. మరి ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉంది. ప్రకటనకే పరిమితమా లేక. ఆచరణలో పెట్టి రైతులకు అండగా ఉంటుందా లేదా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇప్పటివరకు ఎక్కడేసిన గొంగడి అక్కడే కురుస్తున్న వర్షాలకు అధికారులు సైతం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం సర్వేలు కాదు అక్కడ రైతులు ఎలా ఉన్నారు అని సంగతి మర్చిపోయారు. ఒక వైపు భారీ వర్షాల కు వాగులు వంకలు నిండుకుండల పోరళి పారుతున్నాయి. పత్తి చేను వరి చేను జలమయం అయ్యాయి. చేతికొచ్చిన పంట అకాల వర్షాలతో నష్టాల్లో కురుకపోయినా.రైతు. సర్వే చేసే అధికారులు సర్వేలు చేయడంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఇది ఇలా ఉండగానే శిథిలా వ్యవస్థలో పలు గ్రామాల్లో పట్టణాలలో సైతం బీద ప్రజలు నివసిస్తున్నారు. కనీసం వాళ్ళ గురించి కూడా ఆలోచించని అధికారులు. శిథిలా వ్యవస్థలో ఉన్న కొన్ని ఇండ్లు ఎప్పుడు కోల్పోతాయో పేద ప్రజలకే తెలియదు. పెద్ద వాగులు వంకలు ప్రవహిస్తున్న వాటికి గ్యారెంటీ లేదు. ఇలా పేదలు నివసిస్తున్న ఇండ్లకు ఎక్కడ గ్యారెంటీ ఉంది. సంబంధిత బాధితులు అంటున్నారు. ఏదైతే ఏముంది మూగజీవాలకు సైతం వర్షాలకు తడిసి ముద్దయి దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నాయి.. ఎక్కడ చూసిన అకాల వర్షానికి ఒకవైపు అన్నదాత మరోవైపు శిథిలా వ్యవస్థలో నివసిస్తున్న గ్రామాల్లో పట్టణాల్లో నిరుపేద ప్రజలు. కనీసం జిల్లా అధికారులైన ఇప్పటివరకు స్పందన లేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు అని జిల్లా వ్యాప్తంగా కోడైకొస్తుంది. ఏది ఏమైనా రైతులను నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై జిల్లా అధికారులపై ఉంది. ఇప్పుడైనా స్పందించి జిల్లా అధికారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సహాయక చర్యలు చేపట్టి రైతులకు నిరుపేదలకు అండగా ఉంటూ ప్రభుత్వం నుండి సాయం మరియు సహాయక చర్యలు. అందించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



**జూబ్లీహిల్స్ ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీత గోపినాథ్ గెలుపే లక్ష్యంగా మాజీమంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, కిరణ్ నాయక్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ, ఇంటింటి ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధించడం జరిగింది.

# ప్రైవేటు ఆలయాలపై దృష్టి పటిష్ఠ భద్రత, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం

**నమస్తే హైదరాబాద్ :** కార్తీకశుద్ధ ఏకాదశి రోజైన శనివారం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మృతిచెందిన ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.. భవిష్యత్తులో మరే ఆలయంలో కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ఠ రక్షణ, భద్రత చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేవదాయ శాఖ పరిధిలో వున్న ఆలయాలతోపాటు ప్రైవేటు వ్యక్తులు, ట్రస్టులు, సంస్థల నిర్వహణలో వున్న ఆలయాల గురించి సమగ్ర వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, దేవదాయ శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. వాస్తవానికి దేవదాయ శాఖ పరిధిలో సిక్స్-ఏ, సిక్స్-బీ, సిక్స్-సీ, సిక్స్-డీ కేటగిరీల్లో వున్న ఆలయాల గురించి మాత్రమే ఆ శాఖ అధికారుల వద్ద పక్కా సమాచారం వుంటుంది. దేవదాయ శాఖ పరిధిలో వున్న ఆలయాల్లో ముఖ్య జాతర్లు, వార్షికోత్సవాలు, కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు జరిగేటప్పుడు ఈవోలు, జూనియర్/ సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమిస్తారు. అవసరమైన క్యూ లైన్లు, ఇతర సదుపాయాలను కల్పిస్తుంటారు. కానీ ప్రైవేటు ఆలయాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎన్ని వున్నాయనే సమాచారం దేవదాయ శాఖ వద్ద లేదు. ఈ నేపథ్యంలో కాశీబుగ్గలో ఒక ప్రైవేటు వ్యక్తి నిర్వహణలో వున్న ఆలయంలో జరిగిన విషాద ఘటనను పరిగణలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా వున్న ప్రైవేటు ఆలయాలపై నివేదికలు సిద్ధం చేయాలని మంత్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, వంగలపూడి అనిత.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లకు సూచించారు. అధికారుల ఆదేశాల మేరకు దేవదాయ శాఖ ఈవోలు.. గ్రామాలు, పట్టణాల్లో ప్రైవేటు ఆలయాల వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఏ ఊరులో ఎన్ని ప్రైవేటు గుడులు వున్నాయి? వాటిని ఎవరు నిర్మించారు? ప్రస్తుతం ఎవరు నిర్వహిస్తున్నారు? జాతరలు, ముఖ్యమైన పండుగలు, వార్షికోత్సవాలు ఏయే రోజుల్లో జరుగుతాయి? ఎంతమంది భక్తులు ఈ కార్యక్రమాలకు వస్తుంటారు? ఏటేటా భక్తులు ఎంత మేర పెరుగుతున్నారు? తదితర అంశాలపై సోమవారం నుంచి వివరాలు సేకరించనున్నారు. ఇంకా భక్తులు ఆలయంలోకి వెళ్లే మార్గాలు/ వచ్చే మార్గాలు ఎలా వున్నాయి? బారికేడ్లు/రెయిలింగ్ సామర్థ్యం ఎంత? ఆలయ గర్భగుడిలో ఒకేసారి ఎంతమంది భక్తులు వుండవచ్చు? విద్యుత్ లైన్లు ఎలా వున్నాయి? సీసీ కెమెరాలు వున్నాయా? తదితర అంశాలపైనా సమగ్ర నివేదికలను రూపొందించి సంబంధిత అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు అందజేయాలి.

# పోలీసు లు, ప్రజలకు సౌకర్యం ..

## నూతన లిఫ్ట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్.



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఆధునిక సౌకర్యాల కల్పనలో భాగంగా నూతన లిఫ్టను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు. హెటెరో ల్యాబ్స్, ఫార్ములేషన్స్ డైరెక్టర్ డాక్టర్ పి.ఆర్. భాస్కర్ రెడ్డి సహాయంతో, సి ఎస్ ఆర్ నిధుల నుండి 8.5 లక్షల ఖర్చుతో లిఫ్ట్ ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా ఎస్పీ జానకి ఐపిఎస్ మాట్లాడుతూ ..

"పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా సిబ్బంది, అలాగే జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. పోలీస్ శాఖకు సహకరిస్తూ ముందుకు వచ్చిన హెటిరో ల్యాబ్ సంస్థకు మరియు డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పోలీస్ శాఖకు అండగా నిలిచే ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తాయి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెటేరో ల్యాబ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఫణి రాజ కిరణ్, ఫైనాన్స్ హెడ్ రవి కిరణ్, అరుణ్ - కార్పొరేట్ ఆఫీస్ పాల్గొన్నారు. ఎస్పీ ఎన్ బి రత్నం, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏవో రుక్మిణి భాయి, ఆర్ ఐ లు కృష్ణయ్య, నగేష్ మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీ మద్యం కాదు.. కల్తీ కేసు ని మానుఫ్యాక్చర్ చేశారు..!

**చట్టపరంగా ఎదురుకుంటాం.. నిజాయితీ గా బైటకి వస్తాం..!**
**మొంథా తుపాన్ వాళ్లనష్టపోయిన రైతులు - కాశీబుగ్గ తొక్కిసలాట మరణాలు.. మెడికల్ కాలేజ్ ప్రయివేటికారణ సమస్యలను డైవర్ట్ చేసేందుకే ఈ అరెస్ట్..!**
**కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ ను కండించిన జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్..**



**నమస్తే హైదరాబాద్ :**రాష్ట్రా వ్యాప్తంగా కల్తీ మద్యం వ్యవహారం పొలిటికల్ హిట్ పెంచి ఇరుపక్షల మధ్య మాటల యుద్ధమే జరిగింది. ఈనేపథ్యంలో మాజీమంత్రి జోగి రమేష్ పాత్రఉందని కూటమి నేతలు విమర్శించటం దానికి తోడు నకిలీ మద్యం తయారు చేసిన జనార్దన్ వీడియో విడుదల లాంటి కీలక ఘటల్లో జోగి పాత్ర ఉందని ఎక్సైజ్ మరియు పోలీస్ శ్యాఖల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నాడు మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటివద్దకు చేరుకొని నోటీసులు ఇచ్చారు అనంతరం అరెస్ట్ చేసి విజయవాడ లోని ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. దింతో వందలాది గా కార్యకర్తలు, నాయకులు ఇబ్రహీంపట్నం లోని జోగి ఇంటికి చేరుకొని అక్రమ అరెస్ట్ అని ఖండించారు. అయితే ఇటీవలే జోగి రమేష్ కుటుంబ సామెతంగా కనకదుర్గమ్మ సాక్షిగా కల్తీ మద్యం తయారీ లో తన ప్రమేయం ఏమి లేదని ప్రమాణం చేసిన సంగతి అందరికి తెలిసిందే, చోటు చేసుకున్న పరిణామలతో రమేష్ తనయుడు జోగి రాజీవ్ మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపూచేందుకే ఈ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు.మెడికల్ కాలేజి ల ప్రయివేటికరణ - మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల నష్ట పరిహారం మరియు కాశీబుగ్గ తొక్కిసలాట మరణాలు డైవర్ట్ చేసందుకే ఈ అక్రమ అరెస్ట్ చేసారని అన్నారు కల్తీ మద్యం కాదు.. కల్తీ కేసు ని మానుఫ్యాక్చర్ చేశారని చట్టపరంగా ఎదురుకుంటాం నిజాయితీ గా బైటకి వస్తాం అని తెలిపారు. దింతో పార్టీ అధిష్టానం' జోగి రమేష్' అరెస్ట్ ను ఏవిధంగా ఖండిస్తుందో అంటూ ప్రజల్లో సందేహం మొదలైంది. అలాగే ఈ అరెస్ట్ నేపథ్యంలో జోగి త్వరలో విడుదల అయి నిజాయితిగా బైటకు వస్తే మైలవరం నియోజికవర్గం తో పాటు రాష్ట్రం లో జోగి రమేష్ మైలేజ్ పెరుగుతుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే తండ్రి కి సపోర్ట్ గా నిలిచినా నేపథ్యంలో జోగి రాజీవ్ పొలిటికల్ గా పట్టు సాధిస్తారా..? ఫుల్ టైం పాలిటిక్స్ లో ఉంటూ పార్టీ శ్రేణులకు అండగా ఉంటారా..? అనే చర్చ మొదలైంది.ప్రస్తుతం ఉన్న పరిణామాలు చూస్తుంటే జోగి రాజీవ్ ముమ్ముందు ఫుల్ టైం పాలిటిక్స్ లో ఉంటారని తెలుస్తుంది. జోగి చేస్తున్న పోరాటం పార్టీ లో మనుగడ కోసమే అని కూటమి నేతలు అంటుంటే ఇది నియోజికవర్గం లోని ప్రజల్లో సుస్థిర స్థానం కోసం మరియు పార్టీ బలోపేతం కోస%శీ% అని అంటున్నారు వైసీపీ కార్యకర్తలు.యువ నేత ఎంట్రీ తో కార్యకర్తల్లో నూతన ఉత్సగం రాగ ఇక తన తండ్రి కోసం న్యాయ పోరాటం చేస్తున్నట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా జోగి విడుదల అయి తిరిగి వస్తే రాజకీయ భవిష్యత్తు కూడా తిరుగుండదు అనే చర్చ జోరుగా జరుగుతుంది. రానున్న రోజుల్లో కాలం ఎవరిని ఎటు తిప్పుతుందో చూడాలి మరి.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల విభాగం అధ్యక్షునిగా బుడిగే రవికుమార్ గౌడ్ నియామకం



**హైదరాబాద్, నవంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బుడిగే రవి కుమార్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల విభాగం కి అధ్యక్షులుగా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బుడిగే రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర క్రీడాకారుల విభాగం కు ప్రెసిడెంట్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్,నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు ఉంటానని బాధితులకు న్యాయం లభించేలా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించినందుకుగాను సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# సీఐఐ సదస్సుకు పటిష్ఠ బందోబస్తు అధికారులతో డీజీపీ సమీక్ష



నగరంలో ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న పారిశ్రామిక పెట్టుబడిదారుల (సీఐఐ) సదస్సుకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) హరీష్‌కుమార్‌గుప్తా తెలిపారు.ఈ మేరకు ఆదివారం పోలీసు అధికారులతో ఆయన సమీక్ష సమావేశంలో నిర్వహించారు. నగరంలో ఆదివారం డీజీపీ సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొని బిజీగా గడిపారు. ఉదయం నగరానికి వచ్చిన ఆయన ముందుగా కాపులుప్పాడలోని డంపింగ్‌యార్డుకు వెళ్లి అక్కడ పోలీసులు వివిధ సందర్భాల్లో సీజ్ చేసిన పదివేల కేజీలకుపైగా గంజాయిని దహనం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి బీచ్‌రోడ్డుకు చేరుకుని రూ.రెండు కోట్ల అంచనావ్యయంతో చేపట్టదలచిన పోలీస్‌మెస్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఐపీఎస్ అధికారులు నగరానికి వచ్చినపుడు వారికి అందే ప్రయాణ భత్యంతో తమకు అనుకూలమైన స్టార్‌హోటల్‌లో బస చేసేందుకు వీలుగా నగరంలోని 14 స్టార్‌హోటళ్లతో సీపీ శంఖబ్రతబాగ్చి చేసుకున్న అవగాహన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర హోటల్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేసి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఈనెల 14,15 తేదీల్లో జరిగే పారిశ్రామిక పెట్టుబడిదారుల సదస్సు (సీఐఐ) ఏర్పాట్లు పరిశీలించారు. అక్కడి నుంచి పోలీస్ కమిషనరేట్‌లోని సమావేశ మందిరానికి చేరుకున్నారు. నగరంలోని ఏసీపీ అంతకంటే పైస్థాయి అధికారులతో సీఐఐ సదస్సుకు బందోబస్తు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం పార్క్‌హోటల్‌కు చేరుకుని పోలీస్ అధికారులు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. సోమవారం డీజీపీ తిరిగి విజయవాడ వెళ్లనున్నారు. స్టార్‌హోటళ్లలో పోలీస్‌బాస్‌ల బస14 హోటళ్లతో ఒప్పందం కుదుర్చుకున్న సీపీనగరానికి వచ్చే పోలీస్ ఉన్నతాధికారులు బసచేసేందుకు 14 స్టార్ హోటళ్లతో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ఆదివారం ఒప్పందం చేసుకున్నారు. బీచ్‌రోడ్డులోని పోలీస్ మెస్‌లో విశాఖ హోటల్ మర్చంట్స్ అసోసియేషన్‌తో ఆదివారం జరిగిన కార్యక్రమంలో డీజీపీ హరీశ్‌కుమార్‌గుప్తా సమక్షంలో హోటళ్ల ప్రతినిధులు, సీపీ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఏడో వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా హోం మంత్రిత్వ శాఖ ఐపీఎస్ అధికారులకు తొమ్మిది నుంచి 15 స్థాయిల మధ్య వేతనశ్రేణులు నిర్ణయించిందన్నారు. అధికారులు తమ వేతనశ్రేణి ప్రకారం లభించే టీఏ (ప్రయాణ భత్యం) నిబంధనలకు అనుగుణంగా ఒప్పందం చేసుకున్న ఈ 14 హోటళ్లలో తమకు నచ్చిన హోటల్‌లో నగదు చెల్లింపు రహితంగా బస వుండవచ్చన్నారు. నగరంలో జాతీయ, అంతర్జాతీస్థాయి సదస్సులు జరిగినప్పుడు, ప్రముఖుల పర్యటనలప్పుడు బందోబస్తు కోసం ఇక్కడకు వచ్చే ఐపీఎస్ అధికారులకు వసతి సమస్య ఏర్పడుతున్నదని, తాజాగా హోటల్స్ అసోసియేషన్‌తో కుదిరిన ఒప్పందంతో ఈ సమస్య తీరిపోతుందన్నారు.

# అరాచకాల జోగి ఎన్నో వివాదాలు, అవినీతి ఆరోపణలు

నాడు చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నం

ఆ తర్వాత కానుకగా మంత్రి పదవి

గత ప్రభుత్వంలో అగ్రిగోల్డ్ భూముల కబ్జా

అధికారం పోయాక అక్రమాలు బయటకు

రెవెన్యూ-సీఐడీ జాయింట్ సర్వేలోనూ

భూముల కబ్జాపర్వం నిర్ధారణ

తాజాగా నకిలీ మద్యం కేసులో అరెస్ట్

అద్దేపల్లి జనార్దనరావుతో కలిసి తయారీ

కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు కుట్ర



**నమస్తే హైదరాబాద్ :** గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అడ్డూ అదుపూ లేకుండా వ్యవహరించారు. అక్రమాలకు పాల్పడ్డారు. వివాదాస్పదంగా వ్యవహరించారు. అగ్రిగోల్డ్ భూముల కబ్జా నుంచి ఇప్పుడు నకిలీ మద్యం వరకు ఆయనపై ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలో వైసీపీ శ్రేణులు టీడీపీ ప్రధాన కార్యాలయంపైన, గన్నవరం టీడీపీ కార్యాలయంపైన దాడులకు పాల్పడిన క్రమంలో జోగి రమేశ్ ఏకంగా నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ఈ ఉదంతంతో ఒక్కసారి గా వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత వైసీపీ అధినేత జగన్ ప్రాపకంతో మంత్రి అయ్యారు. అధికారం కోల్పోయాక నాటి అక్రమాలన్నీ వెలుగులోకి రావటంతో ఇప్పుడు జోగి రమేశ్ మెడకు చుట్టుకుంటున్నాయి.

చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నం

గత ప్రభుత్వంలో గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడితో పాటు టీడీపీ కేంద్ర కార్యాలయంపైనా దాడికి వైసీపీ నేతలు పథక రచన చేసి అమలు చేశారు. నాడు పెడన ఎమ్మెల్యేగా ఉన్న జోగి రమేశ్ ఒకడుగు ముందుకు వేసి చంద్రబాబు ఇంటిపైనే దాడికి ప్రయత్నించారు. టీడీపీ శ్రేణులు బలంగా ప్రతిఘటించడంతో ఆయన ప్రయత్నం ఫలించలేదు. జోగి రమేశ్ చేసిన ఈ పనికి ప్రతిఫలంగా వైసీపీ అధినేత జగన్ ఆయనకు రాష్ట్ర మంత్రి పదవిని కట్టబెట్టారు.మంత్రి పదవి వచ్చాక జోగి టీడీపీపై ఒంటికాలిపై లేస్తూ వివాదాలకు ఆజ్యం పోసేవారు. అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేశ్ అగ్రిగోల్డ్ భూ ముల కబ్జాకు పాల్పడ్డారు. గతేడాది జనవ రి 20న విజయవాడ టూటౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ, విజయవాడ రూరల్ తహసీల్దార్‌కు ఒక లేఖ వచ్చింది. 'అగ్రిగోల్డ్‌కు చెందిన అవ్వా వెంకట నారాయణరావు అనే వ్యక్తి అంబాపురం గ్రామంలోని రీ సర్వే నంబర్ 69/2, 87లో భూమి కొనుగోలు చేశారు. ఆ భూమిలోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి బోర్డు ఏర్పాటు చేశారు. సర్వే నిర్వహించి సరిహద్దులు నిర్ణయించండి' అని కోరా రు. దీనిపై తహసీల్దార్ విచారణ జరిపి ఎస్ఐకు నివేదికను అందజేశారు. 'అంబాపురం గ్రామంలో సర్వే నంబర్ 88లో పోలవరపు మురళీమోహన్‌కు చెందిన ఎకరం భూమిని ప్లాట్లుగా విభజించి గతంలోనే విక్రయించారు. అదే సర్వే నంబర్‌లోని భూమి ని జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్, సోదరుడు జోగి వెంకటేశ్వరరావుకు విక్రయించారు. రీసర్వే నం బర్ 87లో ఖాళీగా ఉన్న భూమిని గ్రామ సర్వేయర్ నివేదిక మేరకు తహసీల్దార్ కార్యాలయం నుంచి భూమి స్వాధీన ఉత్తర్వులను పొంది, సర్వేనంబర్ 88 స్థానంలో 87గా సవరణ చేయించుకున్నారు. ఆ భూమి ఈడీ అటాచ్‌మెంట్ చేసిన అగ్రిగోల్డ్‌కు చెందినది' అని నివేదికలో పేర్కొన్నారు. దీంతో జోగి రమే శ్ వ్యవహారం వెలుగు చూసింది.

ఈ భూలావాదేవీలకు 2023లోనే అడుగులు పడ్డాయి. అగ్రిగోల్డ్ భూములని తెలిసే జోగి రమేశ్ ఉద్దేశపూర్వకంగా పోలవరపు మురళీమోహన్ దగ్గర భూములు కొన్నట్టుగా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్టు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో రిజిస్ట్రేషన్ చేసిన విజయవాడ రూరల్ సబ్ రిజిస్ట్రార్ సింగ్ ఆ తర్వాత మరో నకిలీ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో చిక్కుకుని పరారీ అయ్యా రు. పోలవరపు మురళీమోహన్ కూడా తాను ఆ భూములను విక్రయించలేదని, తనకేమీ సంబంధం లేదని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసు లో ఏసీబీ పోలీసులు జోగి రాజీవ్, జోగి వెంకటేశ్వరరావును అరెస్టు చేయగా, బెయిల్‌పై బయటకు వచ్చారు. ఆ తర్వాత ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించింది. కొద్దినెలల కిందట సీఐడీ, రెవెన్యూ జాయింట్ ఆపరేషన్ నిర్వహించాయి. వివాదాస్పద భూమిని సర్వే చేయగా, సర్వే నంబర్ 69/2, 87లో భాగమై ఉన్నాయని, ఇవి అటాచ్‌మెంట్ చేసిన అగ్రిగోల్డ్ భూములేనని తేల్చారు. అగ్రిగోల్డ్ గ్రూపునకు చెందిన ఈ భూములు వాస్తవంగా ఎవరి పేరుతో ఉన్నాయో కూడా జాబితాను పొందుపరిచారు.

నకిలీ మద్యం కేసులో కర్త, కమ్మ

నకిలీ మద్యం తయారీలో కర్త, కర్మ జోగి రమేశ్ అని నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు పోలీసులకు చెప్పటంతో ఈ కేసులో ఆయన చిక్కుకున్నారు. అద్దేపల్లి జనార్దనరావు ఎవరో తనకు తెలియదని మొదట్లో జోగి బుకాయించారు. అద్దేపల్లి ఆయన ఇంటికి రావటం, గంటపాటు ఉండటం, గతంలో పలు ఫంక్షన్లలో వీరిద్దరూ కలిసి ఉండటం వంటివి బయటకు వచ్చాయి. అయితే జోగితో అద్దేపల్లికి ఉ న్న బంధాలు పోలీసు విచారణలో బయటపడ్డాయి.

డాక్యుమెంట్లు, కారు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్‌డిస్క్ , ఫోన్ల స్వాధీనం

మరోవైపు.. సిట్, ఎక్సైజ్ బృందాలు మధ్యా హ్నం 12 గంటల ప్రాంతం నుంచి రాత్రి 8 గంటల వరకు జోగి రమేశ్ ఇంట్లో సోదాలు నిర్వహించాయి. కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన కారు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, ఎన్‌వీఆర్ హార్డ్‌డిస్క్, వైఫై రూటర్‌ను, ఆయన భార్య ఫోన్, జోగి సోదరుడు రాము ఫోన్‌ను కూడా సీజ్‌చేశారు.

# స్టీల్‌ప్లాంట్‌కు మార్గం సుగమం

ఈ నెల 14న శంకుస్థాపన?

రూ.1,47,162 కోట్ల పెట్టుబడి

మొదటి దశలో 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యం

2029నాటికి ఉత్పత్తి ప్రారంభం

రెండో దశలో 10.5 మిలియన్ టన్నులు.. 2033నాటికి పూర్తి

63 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

అనుబంధంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు రాక

మౌలిక వసతుల కల్పన పనులు మొదలు



**నమస్తే హైదరాబాద్ :** నక్కపల్లి మండలంలోని విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ భూముల్లో భారీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగం అయ్యింది. ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్స్ సంయుక్తంగా నిర్మించ తలపెట్టిన ఈ స్టీల్‌ప్లాంట్‌కు అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు లభించడంతో మరో పది రోజుల్లో భూమి పూజ చేయనున్నట్టు సమాచారం. తొలిదశలో 8.2 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో దీనిని నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.యూరప్‌లోని లక్సెంబర్గ్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పల్ స్టీల్ కంపెనీసంయుక్తంగా నక్కపల్లి మండలంలో భారీ ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ కోసం ప్రభుత్వం గతంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, డీఎల్‌పురం, వేంపాడు, చందనాడ గ్రామాల పరిధిలో గతంలో సుమారు 3,555 ఎకరాలను సేకరించింది. ఇందులో బుచ్చిరాజజుపేటలో 102.18 ఎకరాలు, చందనాడలో 840.2 ఎకరాలు, డీఎల్‌పురంలో 674.39 ఎకరాలు, రాజయ్యపేటలో 36.62 ఎకరాలు, వేంపాడులో 510.92 ఎకరాలు.. మొత్తం 2,164.31 ఎకరాలను స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించింది. మొత్తం రూ.1,47,162 కోట్ల పెట్టుబడులతో రెండు దశల్లో నిర్మించే స్టీల్ ప్లాంట్‌కు అటవీ, పర్యావరణ శాఖలు మినహా మిగిలిన అన్ని అనుమతులు ఇప్పటికే వచ్చేశాయి. సెప్టెంబరు 27వ తేదీన పాటిమీద గ్రామం వద్ద నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటును ఎవరూ వ్యతిరేకించలేదు. తాజాగా అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు కూడా లభించడంతో మొదటి దశ నిర్మాణ పనులకు ఈ నెల 14వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్టు సమాచారం.నాలుగేళ్లలో మొదటి దశ ఉత్పత్తిస్టీల్‌ప్లాంట్ మొదటి దశ పనులను 2029నాటికి పూర్తిచేయాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకున్నది. తొలుత 7.3 లక్షల టన్నుల వార్షిక ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభిస్తారు. రెండో దశలో 10.5 మిలియన్ టన్నులు వార్షిక ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో 2033 నాటికి పనులు పూర్తిచేస్తారు. స్టీల్‌ప్లాంట్ అవసరాల నిమిత్తం (ముడి సరుకు దిగుమతి, ఉక్కు ఉత్పత్తుల ఎగుమతి) డీఎల్ పురం సముద్ర తీరంలోపోర్టును నిర్మించనున్నారు. ఇందుకు 128 ఎకరాల భూమి అవసరమని ప్రభుత్వాన్ని కోరాయి. ఇంకా నక్కపల్లి మండలం గుల్లిపాడు రైల్వేస్టేషన్ నుంచి స్టీల్‌ప్లాంటు వరకు కొత్తగా రైల్వేట్రాక్ నిర్మించాలన్న ప్రతిపాదన కూడా వుంది. మిట్టల్- నిప్పన్ స్టీల్స్‌లో సుమారు 63 వేల మందికి ఉద్యోగ, ఉపాధి లభిస్తాయని భావిస్తున్నారు. స్టీల్‌ప్లాంటుకు అనుబంధంగా ఏర్పాటయ్యే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో కూడా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది.

మౌలిక వసతుల పనులు మొదలు..నక్కపల్లి మండలంలో నిర్మాణం కానున్న స్టీల్‌ప్లాంట్‌కు మౌలిక సదుపాయాల కల్పన పనులు మొదలయ్యాయి. స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన నీటిని ఏలేరు లేదా పోలవరం ఎడమ కాలువల నుంచి సరఫరా చేస్తారని తెలిసింది. ఇందుకు కోసం పైపులైన్ వేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. 1100 మి.మీ.ల వ్యాసార్ధంగల భారీ పైపులను వెదుళ్లపాలెం, సీహెచ్‌బీ అగ్రహారం గ్రామాల వద్దకు చేరుస్తున్నారు.

## ఈవిఆర్ హాస్పిటల్ లో ఉచితంగా వైద్య శిబిరం

ఈదుపుగంటి వెంకటరామయ్య జ్ఞాపకార్థంగా....

ఆయన కుమారుడు ఈదుపుగంటి శ్రీనివాస్ ఏర్పాటు చేశారు




**నమస్తే హైదరాబాద్ :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో ఈ వి ఆర్ హాస్పిటల్ లో ఉచిత మెగా వైద్య నిర్వహిస్తున్నారు.దివంగత ఈడ్పుగంటి వెంకటరామయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఈడ్పుగంటి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి వెంకటరామయ్య పేరు మీద ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఈ మెగా వైద్య శిబిరంలో నాలుగు వందల ఇరవై మందికి నడుము నొప్పికి సంబంధించిన ట్రీట్మెంట్ కోసం డేట్స్ ఇవ్వడం జరిగిందని అలాగే ఏంజియోగ్రామ్ కి డెబై మందికి డేట్లు ఇవ్వడం జరిగిందని జనాలు అనుకున్న దానికన్నా ఎక్కువ రావడం వల్ల వెంటనే ట్రీట్మెంట్ ఇవ్వలేకపోతున్నామని వారిని తరువాత తేదీలలో పిలిచి ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు.అలాగే నవంబర్ మూడు నాలుగు తేదీలలో విజయవాడ ఎనికేపాడు లో గల అమరావతి హాస్పిటల్ లో కూడా ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమాలే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా



**నమస్తే హైదరాబాద్ :** అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అని జవహర్ నగర్ బూత్ కమిటీల ఇన్చార్జ్ కేఆర్ నాగరాజు తో వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ లు అన్నారు.సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని జవహర్ నగర్ బూత్ నెంబర్ 213లో జవాహర్ నగర్ ఇన్చార్జ్ జన్ను అరుణాకర్, కాంగ్రెస్ వంద ఓట్ల ఇంచార్జ్ టి ప్రకాష్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:-

జూబ్లీహిల్స్ లో బిజెపి, బీఆర్ఎస్ అగ్రవర్ణాలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల స్వాగతిస్తున్న తీరు చూస్తుంటే

ఇక్కడి నుండి బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని తేల్చిచెప్పారు.పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శించారు. బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్కటంటే ఒక్క తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయలేక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.యావత్ భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా నిరుపేదలందరికి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వారు కొనియాడారు. రాష్ట్ర జనాభాలోని 85 శాతం మంది ఎస్.సి,ఎస్.టి, బి.సి, మైనారిటీ ప్రజలకు సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజలలో రోజు రోజుకు విశ్వసనీయత పెరుగుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని టిఆర్ఎస్,బిజెపి ఫేక్ న్యూస్ లు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయడం ఆకాశం మీద ఉమ్మి వేయడం ఒక్కటే అని హితువు పలికారు. టిఆర్ఎస్ టిఆర్ఎస్ బిజెపి,బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా యువజన నాయకులు ఋగ్వేద రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, బొక్కల ప్రమోద్, బిర్రు రాజు,యువజన కాంగ్రెస్ నాయకులు సంకినేని గంగరాజు,నాళ్లం సుధాకర్, బత్తిని రాజబాబు, చిదుముల్ల నాగరాజు తో పాటు జవహర్ నగర్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌ఈసీ రోడ్డు అధ్వానం



**నమస్తే హైదరాబాద్ :** రావికమతం నుంచి తట్టబంద మీదుగా తోటకూరపాలెం వెళ్లే (ఆర్ఈసీ) ఆర్అండ్‌బీ రోడ్డు తుఫాన్ వర్షాలకు అధ్వానంగా మారింది. ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి వాహన చోదకులకు నరకప్రాయంగా మారింది. కొన్నిచోట్ల రోడ్డు మొత్తం భారీ గొయ్యి ఏర్పడి, వర్షం నీటితో చెరువులను తలపిస్తున్నాయి. దీంతో అనకాపల్లి నుంచి తట్టబంద రావికమతం నడిచే బస్సు సర్వీసుల్లో కొన్నింటిని రద్దు చేశారు. మిగిలిన వాటిని గొంప మీదుగా నడుపుతున్నారు. దీంతో తట్టబంద, గుడ్డిప పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.అడుగుకో గొయ్యితో బస్సుల కమాన్ కట్టలు నేలకు తగిలి, బస్సు బోల్తా పడే ప్రమాదం ఉందని, ఈ కారణంగా ఆ మార్గంలో బస్సులను నడపలేకపోతున్నాయని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. గోతులు పూడ్చే వరకు బస్సులను నడపలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. తట్టబంద, తోటకూరపాలెం రూట్‌లో ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో అనకాపల్లిలో కళాశాలలకు, మరుపాకలోని మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది విద్యార్థులు తాత్కాలికంగా మానేశారు. ప్రస్తుతం ఈ రోడ్డులో ద్విచక్ర వాహనాలు కూడా నడవడానికి వీలు కాని పరిస్థితి నెలకొంది.

రావికమతం, బుచ్చెయ్యపేట, మాకవరపాలెం మండలాల్లో సుమారు వంద గ్రామాల ప్రజలు అనకాపల్లి వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి.

# రాకపోకలకు నేటికీ తప్పని ఇక్కట్లు నల్లవాగుపై ప్రమాదకరంగా బ్రిడ్జీ



**నమస్తే హైదరాబాద్ :** నిత్యం వందల వాహనాలు ప్రయాణించే అద్దంకి-రేణింగవరం రోడ్డు లో నల్లవాగుపై ఉన్న కల్వర్టు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లవాగుకు వరద ప్రవాహం పెరిగింది. కల్వర్టు సపోర్ట్ వాల్ కోసుకుపోయింది. అసలే శిథిలావస్థకు చేరిన కల్వర్టు వరదతో మరింత బలహీన పడింది. కల్వర్టు ఇరుకుగా ఉండడంతో వాహనాలు ఎదురెదురు వచ్చిన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహ నచోదకులు ఆందోళన చెందుతున్నారు. అద్దంకి నుంచి రేణింగవరం వరకు డబుల్ రోడ్డుగా మార్చిన ప్పటికి నల్లవాగు కల్వర్టు మాత్రం చిన్నదిగా ఉంది. జార్లపాలెం, కశ్యాపురంల వద్ద ఉన్న కల్వర్టులు కూడా దెబ్బతిన్నాయి. వర్షాల సమయంలో రాకపోకలు నిలిచి పోతున్నాయి. వాహనాల రాకపోకలు పెరిగినందున మూడు వాగులపై వంతెనల నిర్మాణం చేపట్టాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

బల్లికురవ : తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో రహదారులపై వర్షంనీరు వీడలేదు. గ్రామాలలో దీంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. మండలంలోని కొప్పెరపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాల పక్కన ఉ న్న వీధిలో వారం రోజుల నుంచి వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచి ఉంది. ఈ నీరు వెళ్లే కాలువలు లేక పోవడంతో అలానే ఉంది. ప్రజలు నీటిలోనే రాక పోకలు సాగిస్తున్నారు. కాలువలు లేకపోవడంతో ఈ నీరు అలానే పాచిపట్టిందని ప్రజలు వాపోతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా, రోడ్లపై నీరు నిలుస్తోందని, విద్యార్థులు సైతం పాఠశాలకు రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులు వెంటనే వర్షపు నీరు ముందుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పంగులూరు : పంగులూరు ఇసుకవాగులో నేల చప్టాపై గుంతలను పూడ్చేందుకు ఉపయోగించిన బంకమట్టితో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మొంథా తుపాన్ కారణంగా వరద తాకిడికి పంగులూరు నుంచి తక్కెళ్లపాడు వెళ్లే రోడ్డు లోని నల్లవాగు చప్టాపై భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతులు పూడ్చేందుకు నల్లటి బంకమట్టిని వినియో గించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అద్దంకి : మండల కేంద్రమైన అద్దంకితో మండలం లోని మూడు గ్రామాలకు రాకపోకలు నేటికీ ప్రారంభం కాలేదు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టిన మరో వారం పడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. తిమ్మాయపాలెం-ఇలపావులూరు ఆర్అండ్బీ రోడ్డులో మోదేపల్లి వద్ద చిలకలేరు వాగు ఉధృతికి రోడ్డు కోసుకుపోయింది. అదే సమయంలో పేరాయపాలెం వద్ద ధోర్నపువాగుపై ఉన్న వంతెన కొట్టుకుపోయింది. దీంతో మండలంలోని పేరాయపాలెం,? దేనువకొండ, ఉమ్మనేనివారిపాలెంల నుంచి అద్దంకికి రాకపోకలు నిలిచిపోయాయి. తాళ్లూరు, వెల్లంపల్లి మీదుగా అద్దంకి చేరుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో తాళ్లూరు, చీమకుర్తి, మద్దిపాడు మండలాలలోని పలు గ్రామాల నుంచి కూడా అద్దంకికి వచ్చే అవకాశం లేకుండా పోయింది. అద్దంకి నుంచి తాళ్లూరు, గంగవరం, బొద్దికూరపాడులకు నడిచే ఆర్టీసీ బస్సులను నిలిపి వేశారు. తాత్కాలిక మరమ్మతులు వెంటనే పూర్తి చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బంకమట్టితో మరమ్మతులు వాహనచోదకులకు ఇక్కట్లు పంగులూరు: పంగులూరు ఇసుకవాగులో నేలచప్టాపై గుంటలు పూడ్చేందుకు ఉపయోగించిన బంకమట్టితో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మొంథా తుఫాన్ కారణంగా వరద తాకిడికి పంగులూరు నుంచి తక్కెళ్లపాడు వెళ్లే రోడ్డు లోని నల్లవాగు చప్టాపై భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతులను పూడ్చేందుకు బంకమట్టిని వినియోగిం చడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొమర్నేనివారిపాలెం(పర్చూరు) : మొంథా తుఫాను ప్రభావంతో రోడ్లు దెబ్బతిని రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా, కాలువలు, వాగులకు గండ్లు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఆయా మార్గాల నుంచి ప్రజలు రాకపోకలు సాగించేందుకు నానా అగచాట్లు పడాల్సిన పరిస్థితి. దీంతో గ్రామ పంచాయితీ, స్థానిక నేతల సారథ్యంలో ప్రత్యేక ఎక్సకవేటర్‌ను ఏర్పాటు చేసుకొని దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు శరవేగంగా సాగుతున్నాయి.

# వానలోటు తీర్చిన మొంథా తుఫాను





**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ ఫలితంగా రాష్ట్రంలో వర్షపాతం గణనీయంగా పెరిగింది. జూన్ నుంచి సెప్టెంబరు వరకు -7.5శాతం వర్షం లోటు ఉండగా, అక్టోబరులో తుఫాను ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసి, వర్షపాతం ం10.96శాతానికి చేరింది. సెప్టెంబరులో సాధారణ వర్షపాతం 14.3 సెంటీమీటర్లు కాగా, కేవలం 8.9సెంటీమీటర్ల వర్షమే కురిసింది. అలాగే అక్టోబరులో 16 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతానికి 13.6 సెంటీమీటర్ల నమోదైంది. అయితే శ్రీకాకుళం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, నెల్లూరు జిల్లాల్లో సాధారణం కన్నా అత్యధికంగా వర్షాలు కురవగా, విజయనగరం, మన్యం, కాకినాడ, కోనసీమ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సాధారణ వర్షపాతానికి స్వల్పతేడాతో వానలు పడ్డాయి. ఈ జిల్లాల్లో సెప్టెంబరు-అక్టోబరు నెలల్లో చాలా వ్యత్యాసం వచ్చింది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో సాధారణ కన్నా చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అలాగే కోస్తాంధ్రలో 18.1 సెంటీమీటర్లకు 15.8 సెంటీమీటర్లు, రాయలసీమలో 13.6 సెంటీమీటర్లకు 8.6 సెంటీమీటర్ల వర్షపాతమే నమోదైంది. అయితే గతనెల చివరి వారంలో తుఫానుకారణంగా దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. ఇక, జూన్ 1 నుంచి ఇప్పటి(నవంబరు2) వరకు 75.7 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతానికి 84 సెంటీమీటర్ల వాన పడింది. సగటున అల్లూరి, మన్యం జిల్లాల్లో 63 రోజులు వానలు కురవగా, నెల్లూరు జిల్లాలో 20రోజులే వర్షం పడింది. నైరుతీ రుతుపవన కాలంలో వర్షపాతం తక్కువగానే ఉండగా, గత నెల మూడో వారంలో వచ్చిన ఈశాన్య రుతుపవనాలు, మొంథా తుఫాను ప్రభావంతో వరుసగా భారీ వర్షాలు కురవడంతో వాన లోటు తీరింది. అయితే ఖరీఫ్ సీజన్‌లో అతి తక్కువ వర్షాలు కురిసిన ప్రకాశం, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లోని 37 మండలాలను ప్రభుత్వం కరువు ప్రాంతాలుగా ప్రకటించింది.


# రాయాలా.. వద్దా టెట్‌పై అయోమయంలో ఇన్ సర్వీస్ టీచర్లు

**లక్ష మంది టీచర్లపై టెట్ ప్రభావం**

**ఇప్పటిదాకా 6 వేల మంది దరఖాస్తు**

**రివ్యూ పిటిషన్‌కు సర్కారు నిర్ణయం**

**సుప్రీంకోర్టు తీర్పుపైనే భవితవ్యం**



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రస్తుతం 1.8 లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారు. అందరూ టెట్ ఉత్తీర్ణులు కావాల్సిందేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 2011కు ముందు డీఎస్సీల ద్వారా నియామకమైన టీచర్లంతా టెట్ రాసి ఉత్తీర్ణత సాధించాలి. వారిలో ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మినహాయింపు ఉంది. అయితే, ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నప్పటికీ పదోన్నతి పొందాలంటే మాత్రం తప్పనిసరిగా టెట్ ఉ త్తీర్ణత సాధించాలని సుప్రీం స్పష్టం చేసింది. కాగా, పీఈటీ, పీడీలకు టెట్ అవసరం ఉ ండదు. దీంతో సుమారు లక్ష మంది టీచర్లు ఇప్పుడు టెట్ రాయాల్సి ఉంటుంది. ఐదేళ్లలోపు సర్వీసు ఉండి పదోన్నతి దక్కదు అనుకునేవారు టెట్‌కు దూరంగా ఉ ంటారు. కానీ, ఐదేళ్లు దాటి సర్వీసు ఉన్నవారు, ఐదేళ్లలోపు సర్వీసు ఉండి పదోన్నతి దక్కే అవకాశం ఉన్నవారు టెట్ ఉత్తీర్ణత సాధించాలి. 5,916 మంది దరఖాస్తు

టెట్ నుంచి మినహాయింపు లభిస్తుందని చాలా మంది టీచర్లు ఆశిస్తుంటే టెట్ రాయాలని కొందరు టీచర్లు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. ఇప్పటివరకు 5,916 మంది టీచర్లు టెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముంది. డిసెంబరు 10 నుంచి ప్రారంభమయ్యే టెట్ పరీక్షలకు వీరు హాజరుకానున్నారు. కాగా, ఇప్పటివరకు మొత్తంగా 53,560 మంది టెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 18,982 మంది పురుషులు, 34,578 మంది మహిళలు ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఈ ఏడాది సెప్టెంబరు 1న వచ్చింది. కోర్టు ఆదేశాల ప్రకారం అప్పటినుంచి రెండేళ్లలోపు టెట్ లేని వారు టెట్ అర్హత సాధించాలి. దీంతో మినహాయింపుపై ఆశలు పెట్టుకోకుండా చాలా మంది టీచర్లు టెట్ రాయాలనే యోచనలో ఉన్నారు. కాగా, ఉపాధ్యాయ సంఘాల నేతలు మాత్రం టెట్ నుంచి మినహాయింపు లభిస్తుందని, వేచిచూడాలని టీచర్లకు సలహా ఇస్తున్నారు. ఆ సబ్జెక్టుల టీచర్ల ఆందోళన

దాదాపు 20 ఏళ్ల సర్వీసు తర్వాత ఇప్పుడు పోటీ పరీక్ష రాయడం అంత సులభం కాదని టీచర్లు అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా టెట్‌కు సన్నద్ధమై ఉతీర్ణత సాధించడం కష్టమనేది వారి వాదన. అందులోనూ గణితం, సైన్స్ టీచర్లకు టెట్ మరింత కష్టంగా మారనుంది. భాషా సబ్జెక్టులు, సోషల్ స్టడీస్‌లో దాదాపు సగం ప్రశ్నలు సంబంధిత సబ్జెక్టు నుంచి వస్తాయి. కానీ గణితం, ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్... మూడు సబ్జెక్టులకు కలిపి ఒకే పరీక్ష రాయాలి. ఆయా సబ్జెక్టుల్లో ఒక్కో దాని నుంచి 20 మార్కులకే ప్రశ్నలు వస్తాయి. దీంతో 150లో 20 మినహా మిగిలినవి ఇతర సబ్జెక్టులు, జనరల్ ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. దీంతో ఆ సబ్జెక్టుల టీచర్లు మరింత ఆందోళనలో ఉన్నారు. 150 మార్కులకు జరిగే టెట్‌లో ఓసీలు 90 మార్కులు, బీసీలు 75 మార్కులు, ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు 60 మార్కులు దక్కించుకుంటేనే ఉతీర్ణత సాధిస్తారు.

మినహాయింపు దక్కకపోతే? ఇన్ సర్వీసు టీచర్లకు సుప్రీంలో మినహాయింపు దక్కకపోతే ఉద్యోగానికే ప్రమాదం ఏర్పడుతుంది. ఐదేళ్లకు మించి సర్వీసు ఉన్న టీచర్లు రెండేళ్లలోపు టెట్ ఉత్తీర్ణత సాధించాలి. లేనిపక్షంలో ఉద్యోగం కోల్పోతారు అని సుప్రీంకోర్టు తీర్పు చెబుతోంది. ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మాత్రం మినహాయింపు ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు సుప్రీం తీర్పుపై రివ్యూ పిటిషన్లు వేశాయి. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం కూడా వారితో పాటు రివ్యూ పిటిషన్ వేయనుంది. అయినా, సుప్రీంలో టెట్‌పై మినహాయింపు దక్కకపోతే పరిస్థితి ఏంటని టీచర్లలో ఆందోళన పెరుగుతోంది.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి: యూటీఎఫ్

ఇన్ సర్వీసు టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడలో యూటీఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సి ల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెట్ మినహాయింపు కోసం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు 12శాతం ఐఆర్ ప్రకటించాలని, ఆర్థిక బకాయి లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ గోపీమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టంపై త్వరలో నివేదిక

**బీఎన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం**

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర**



**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలు, ఆస్తి నష్టంపై అంచనాలు వేస్తున్నారని, త్వరలోనే ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుతో కలిసి భోగాపురం వద్ద శారదా నది గట్లను, రాయపురాజుపేటలో కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శారదా పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించామని, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. తుఫాన్ నష్టానికి సంబంధించి సీఎం చంద్రబాబునాయుడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు తెప్పించుకుంటున్నారని, తుఫాన్ బాధితులకు ఇప్పటికే అత్యసవర సహాయ కార్యక్రమాలు పూర్తయ్యాయని చెప్పారు. రహదారులు, ఇరిగేషన్, ఇతర రంగాలకు సంబంధించి దశలవారీగా మరమ్మతు పనులు చేపడతామని తెలిపారు. నదుల గట్లను పటిష్ఠం చేయాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా భోగాపురంలో మహిళా రైతులు మంత్రిని కలిసి, నది గట్టుకు కోతకు గురైన ప్రదేశంలో రక్షణ గోడను నిర్మించాలని, లేకపోతే భవిష్యత్తులో గండి పడి తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రక్షణ గోడ ఆవశ్యకతను ఎమ్మెల్యే రాజు కూడా మంత్రికి వివరించారు. రాయపురాజుపేటలో ఎర్రిగెడ్డపై వంతెన, రోడ్డు నిర్మాణం, ఊరగెడ్డపై వంతెన నిర్మాణం చేపడితే రైతులకు ఉపయోగకరంగా ఉ ంటుందని ఎమ్మెల్యే వివరించారు. బీఎన్ రోడ్డు పనులు నెల రోజుల్లో ప్రారంభం చోడవరం నియోజకవర్గం పరిధిలో దెబ్బతిన్న బీఎన్ రోడ్డు పనులను నెల రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడామని, ఆర్థిక శాఖ క్లియరెన్స్‌కు సంబంధించి నెలకొన్న సమస్యపై చర్చించామని, వీలైనంత త్వరలో ఈ పనులు ప్రారంభం కావడానికి అవకాశం ఉ ందని చెప్పారు. మంత్రి వెంట టీడీపీ నాయకులు మల్లునాయుడు, పెదబాబు, పూతి కోటేశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మత్స్యరాజు, పల్లా అర్జున్, రామునాయుడు, సకురు కోటేశ్వరరావు, భోగాపురం రాము, కొట్టాపు చిన్న, నేమాల హరి తదితరులు వున్నారు.

# రాయపర్తి మండలంలోనీ తుఫాన్ ప్రభావిత పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద





**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు రాయపర్తి మండలంలో.. ఇటీవల మోంథా తుఫాన్ ప్రభావంతో ప్రాంతాలలో పర్యటించి రైతుల పంట పొలాలను పరిశీలించారు, అనంతరం రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నా. వరంగల్ జిల్లా కలెక్టర్డా,, సత్య శారద అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం 17% తేమ ఉ న్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వెంట ఈ కార్యక్రమంలో. డి ఆర్ డి ఓ రా%శీ%రెడ్డి మండల తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి .తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ మండల మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజరాణి కొండూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గీరగాని రాజు మరియు స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి సీ మంతం చిత్ర యూనిట్ సందడి



**నమస్తే హైదరాబాద్ :** పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా టీ.ఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న క్రైమ్ థ్రిల్లర్ "%జ%మంతం" సినిమా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సినిమాను అందరూ థియేటర్లలో చూసి చిత్రబృందాన్ని ఆశీర్వదించాలని కోరారు. హీరో వజ్రయోగి, పెడన మండలం జింజేరు గ్రామానికి చెందిన వారు, మాట్లాడుతూ ఈ చిత్రం నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు. '%జ% మంతం" ఒక క్రైమ్ థ్రిల్లర్ మాదిరిగా ఉంటూనే ఒక మంచి సందేశాన్ని అందించే సినిమా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ తాత ప్రశాంత్, దర్శకుడు సుధాకర్ పాణి మరియు చిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సహనిర్మాత గాయత్రి సౌమ్య గుడిసేవ, డీ ఓ పీ శ్రీనివాస్ విన్నకోట ఎడిటర్: అమర్ రెడ్డి మ్యూజిక్ ఎస్. సుహాస్ వ్యవహరించారు.

# సినిమా



## కే-ర్యాంప్ ఈవెంట్‌లో బండ్ల గణేష్

కిరణ్ అబ్బవరం లేటెస్ట్ సినిమా కే- ర్యాంప్ థియేటర్లలో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 03) హైదరాబాద్ లో ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. హీరో కిరణ అబ్బవరంతో పాటు చిత్ర బృందమంతా ఈ ఈవెంట్ కు హాజరైంది. అలాగే పలువురు సినీ ప్రముఖులు కూడా సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "నిజంగా ఇది కే ర్యాంపే. వరసగా హిట్ల మీద హిట్లు కొడుతున్నారు మా తమ్ముళ్లు రాజేష్, శివ. సినిమా ఇండస్ట్రీలో వార్నింగ్స్ వర్కవుట్ కావు.. రాజకీయాల్లో అవుతాయి. ఈ రోజు ఓ కుర్రాడి గురించి చెప్పాలి.. రాయచోటి అనే చిన్న ఊరు నుంచి వచ్చి బెంగళూరులో జాబ్ చేసి.. హీరో అయ్యాడు. మీకేదనిపిస్తే అది చేయండి.. మీ అమ్మ నాన్న కోసం మీ కలలు చంపుకోకండి. ఒక సినిమా హిట్ అవ్వగానే హే వాట్సాప్ వాట్సాప్ అంటూ కాల మీద కాలేసుకుంటున్న ఈ రోజుల్లో.. హిట్ల మీద హిట్లు కొడుతూ నా ఇంట్లో కుర్రాడిలాగా ఉన్నాడు కిరణ్ అబ్బవరం. కిరణ్‌ను చూస్తుంటే చిరంజీవి గారూ గుర్తుకొస్తున్నారు. రేపో మాపో భారతరత్న తీసుకోబోతున్న చిరంజీవిని నువ్వు ఆదర్శంగా తీసుకో. ఈ కుర్రాడు పని చేసిన ప్రతీ సినిమా కొత్త దర్శకుడితోనే. ఒక్క సినిమా హిట్టైతే లోకేష్ కనకరాజ్ తీసుకురా, రాజమౌళిని తీసుకురా, సుకుమార్‌ను తీసుకురా అంటారు.. కిరణ్ అబ్బవరంను చూసి నేర్చుకోండి. కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వండి. మీరు ఒకరోజే కొత్త వాళ్లే కదా.. కిరణ్ వరసగా ఆరుగురు కొత్త దర్శకులను పరిచయం చేసాడంటే ధైర్యం, ఖలేజా ఉన్నోడు ఈ కుర్రాడు. కే ర్యాంప్ అంటే ఇదే. ఆస్తి వారసత్వంగా ఇవ్వొచ్చు.. తెలివి ఎవ్వడూ వారసత్వంగా ఇవ్వలేడు. 1000 కోట్లు ఇస్తా గబ్బర్ సింగ్ ఇస్తారా నాకు.. కష్టపడితే విజయం వస్తది.. వాట్సాప్ వాట్సాప్ అంటే రాదు. నీ ఫ్యూచర్ కే ర్యాంప్' అని ప్రసంగించాడు బండ్ల గణేష్.చోటాకే ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ఫస్ట్ డే నెగిటివ్ టాక్‌తో మొదలైంది.. కానీ డే బై డే టాక్ పెరిగి బ్లాక్‌బస్టర్ స్టేజీకి వచ్చింది.. ఇలాంటి ఫలితం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను.. మా హీరో కిరణ్ అబ్బవరంతో పాటు అందరికీ థ్యాంక్స్' అని చెప్పుకొచ్చారు.

'సినిమాను ఇంత బాగా ఆదరించినందుకు థ్యాంక్యూ.. నా ప్రతీ సినిమా అప్పుడు బండ్ల గణేష్ గారూ సపోర్ట్ చేస్తూ ఉంటారు. కిరణ్ అబ్బవరం గారూ ఈ సినిమా కోసం బాగా కష్టపడ్డారు.. అందరికీ థ్యాంక్స్' అని బ్రహ్మకడలి తెలిపారు.





## మఖానా మంచిదే..కానీ,

తామర గింజలు లేదా ఫూల్ మఖానా ఆరోగ్యానికి మంచిదే అయినా అతిగా తినడం అనారోగ్యం అని మీకు తెలుసా? తామర గింజల్లో కాల్షియం అధికంగా ఉండడంతో శరీరం, ఎముకల్లో కాల్షియం నిక్షేపణ పెరుగుతుంది. దీని వల్ల చర్మంపై ఎలర్జీ, కొరోనరీ ఆర్టనరీ వ్యాధి, కిడ్నీల్లో రాళ్లు పెరిగే అవకాశం ఉంది. మఖానాలోని ఉప్పు రక్తపోటును పెంచి గుండె సంబంధిత వ్యాధులను ప్రేరేపిస్తుంది. మఖానాను అతిగా తినడం వల్ల జ్వరం, దగ్గు, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

మఖానా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, దీనికి అనేక నష్టాలు కూడా ఉన్నాయి. మఖానా ఇనుము, ఫైబర్, ప్రోటీన్, కాల్షియం మంచి మూలం. ఇది గ్లూటెన్ రహితం కూడా. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు తామర గింజలను తినకుండా ఉండాలి. వాటిని తినడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. నిజానికి, శరీరంలో కాల్షియం స్థాయిలు పెరిగినప్పుడు, అది మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. తామర గింజల్లో మంచి మొత్తంలో కాల్షియం ఉంటుంది. కాబట్టి వాటిని తినకుండా ఉండాలి.

తామర గింజల్లో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, అతిగా తినడం వల్ల భారీగా బరువు పెరిగే అవకాశం ఉంది. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు వీటిని తినడం మానేయండి. వీటిలో కాల్షియం రాళ్ల సైజు పెరిగే విధంగా చేస్తాయి.



## ఈ 5 టిప్స్‌తో దెబ్బకు రిపేర్ అవ్వాల్సిందే..

శీతాకాలంలో, ఉష్ణోగ్రతలు పడిపోయినప్పుడు శారీరక విధులు సహజంగానే నెమ్మదిస్తాయి. నీటిని తీసుకోవడం తగ్గుతుంది.. దీని వలన శరీరం నుండి విషాన్ని బయటకు పంపడం కష్టమవుతుంది. శీతాకాలంలో, ప్రజలు ఎక్కువగా వేయించిన లేదా కారంగా ఉండే పదార్థాలు అలాగే.. తీపి ఆహారాలను తింటారు.. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ ఆహారాలు ప్రేగులపై ఒత్తిడిని కలిగిస్తాయి.. విషపూరితం పేరుకుపోయే అవకాశాన్ని క్రమంగా పెంచుతాయి. అదనంగా, శీతాకాలంలో బహిరంగ కార్యకలాపాలు తగ్గుతాయి. చెమట తక్కువగా ఉంటుంది. రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ఇది శరీరం సహజంగా శుభ్రపరిచే ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇలా చలి కాలంలో శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

శీతాకాలంలో, జీర్ణక్రియ మందగిస్తుంది.. శరీరం బరువుగా, అలసటగా అనిపిస్తుంది. నీరు త్రాగకపోవడం, నిద్ర లేకపోవడం వంటి ఆహారపు అలవాట్లను నిర్లక్ష్యం చేయడం వల్ల మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్, అలసట, పొడి చర్మం, రోగనిరోధక శక్తి బలహీనపడటం వంటి సమస్యలు సులభంగా వస్తాయి. ఈ సీజన్‌లో బాహ్య సంరక్షణ మాత్రమే కాకుండా అంతర్గత సమతుల్యత కూడా అవసరం.. ఆరోగ్యకరమైన అలవాట్లు శరీరాన్ని శుభ్రంగా, తేలికగా ఉంచడమే కాకుండా, శక్తిని కాపాడుకోవడానికి, మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి, రోజంతా చురుకుగా ఉండటానికి కూడా సహాయపడతాయి. అందువల్ల, శీతాకాలంలో స్వీయ సంరక్షణ చాలా ముఖ్యం..

ఈ శీతాకాలంలో మీ శరీరాన్ని డీటాక్స్ చేయడానికి ఈ 5 సులభమైన మార్గాలను అనుసరించండి..

ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తూ.. శీతాకాలపు డీటాక్స్ అనేది కష్టమైన ప్రక్రియ కాదని.. మీ దినచర్యలో కొన్ని సాధారణ దశలను జోడించడం వల్ల శరీరంపై సానుకూల ప్రభావం ఉంటుందని చెప్పారు. ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీరు నెమ్మదిగా తాగడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రియం అవుతుంది. ఇది విషాన్ని నెమ్మదిగా తొలగించడంలో సహాయపడుతుంది.

మీ ఆహారంలో పప్పుధాన్యాలు, గంజి, సూప్, ఉడికించిన కూరగాయలు, ఖిచ్డి వంటి తేలికపాటి, వెచ్చని, ఇంట్లో తయారుచేసిన భోజనం ఉండాలి.

రోజూ 10-15 నిమిషాలు సింపుల్ స్ట్రెచింగ్ వ్యాయామం లేదా యోగా సాధన చేయడం వల్ల రక్త ప్రవాహం మెరుగుపడుతుంది.. అలాగే.. బిగుతు తగ్గుతుంది.

చక్కెర ట్రీట్‌లు, ప్యాక్ చేసిన స్నాక్స్‌ను పరిమితం చేయండి. ఎందుకంటే ఈ ఆహారాలు శరీరంలో మంట, విషాన్ని పెంచుతాయి.

నిద్రలో శరీరం సహజ శుభ్రపరిచే ప్రక్రియ చాలా చురుకుగా ఉంటుంది. కాబట్టి, సమయానికి పడుకోవడం, తగినంత నిద్ర పొందడం కూడా చాలా ముఖ్యం. ఈ చర్యలు శీతాకాలంలో తేలికైన, స్పష్టమైన శరీరాన్ని నిర్వహించడం సులభతరం చేస్తాయి.

ఇవి కూడా అవసరం..

మద్యం %-% శీతల పానీయాలను మితంగా త్రాగాలి.

సాయంత్రం వేడి పానీయాలను ఎంచుకోండి.

కొంత సమయం ఎండలో కూర్చోవడం మరిచిపోవద్దు..

ఆమ్లా, నారింజ వంటి కాలానుగుణ పండ్లను ఆహారంలో చేర్చుకోండి..

మంచిగా నీరు తాగండి.. అలాగే.. 7-8 గంటలపాటు నిద్ర పొందండి..

## టీమిండియాకు ఇచ్చింది ఒరిజినల్ వరల్డ్ కప్ ట్రోఫీ కాదా ?

భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఫైనల్‌లో సౌతాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది. ఈ చారిత్రక విజయం తర్వాత ఆటగాళ్లకు మెరిసిపోతున్న ప్రపంచకప్ ట్రోఫీని బహూకరించారు. అయితే, క్రికెట్ అభిమానులకు ఓ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారత జట్టుకు అప్పగించిన ఈ అసలు ట్రోఫీని కొద్దిసేపటికే వెనక్కి తీసుకుంటారు. దీనికి కారణం ఐసీసీ నిబంధనలే. ఐసీసీ టోర్నమెంట్‌లలో అసలైన ట్రోఫీని విజేత జట్టు ఎందుకు ఇవ్వదు ? దానికి బదులుగా ఏమి ఇస్తారు? ఆ వివరాలు ఈ వార్తలో చూద్దాం.

ఐసీసీ నిబంధనల ప్రకారం ఏ ఐసీసీ టోర్నమెంట్‌ను గెలిచినా విజేత జట్టుకు అసలైన ట్రోఫీని శాశ్వతంగా ఇవ్వరు. బహుమతి ప్రదానోత్సవం, ఫోటో సెషన్ తర్వాత, అసలు ట్రోఫీని తిరిగి ఐసీసీకి అప్పగించాలి. దీనికి బదులుగా విజేత జట్టుకు డమ్మీ ట్రోఫీని ఇస్తారు. ఈ డమ్మీ కూడా దాదాపు అసలు ట్రోఫీ లాగే ఉంటుంది. దీని



తయారీలో బంగారం, వెండి కూడా వాడతారు. ఐసీసీ 26 సంవత్సరాల క్రితమే ఈ నిబంధనను తీసుకొచ్చింది. అసలైన ట్రోఫీ దొంగతనానికి గురికాకుండా లేదా పాడవకుండా ఉండేందుకు ఈ చర్య తీసుకున్నారు. అసలైన ట్రోఫీని ఐసీసీ దుబాయ్ ప్రధాన కార్యాలయంలో భద్రపరుస్తారు.

భారత జట్టు అందుకున్న ప్రపంచకప్ ట్రోఫీ డిజైన్, విశేషాలు చాలా ప్రత్యేకమైనవి. మహిళల ప్రపంచకప్ 2025 ట్రోఫీ బరువు 11 కిలోలు, దీని ఎత్తు దాదాపు 60 సెంటీమీటర్లు ఉంటుంది. ఈ ట్రోఫీ వెండి, బంగారంతో తయారు చేశారు. దీనికి మూడు వెండి స్తంభాలు ఉన్నాయి. అవి స్టంప్స్, బెయిల్స్ ఆకారంలో ఉంటాయి. పైభాగంలో రౌండ్‌గా బంగారంతో చేసిన గ్లోబ్ ఉంటుంది. ఈ ట్రోఫీపై ఇప్పటివరకు ప్రపంచకప్ గెలిచిన జట్ల పేర్లు చెక్కి ఉంటాయి. ఈసారి మొదటిసారిగా భారత్ పేరు కూడా ట్రోఫీపై చేరింది. ఇప్పటివరకు జరిగిన 13 ప్రపంచకప్ ఎడిషన్లలో ఆస్ట్రేలియా 7 సార్లు, ఇంగ్లాండ్ 4 సార్లు, న్యూజిలాండ్ ఒకసారి, భారత్ ఒకసారి టైటిల్‌ను గెలుచుకున్నాయి.

హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. నవీ ముంబైలో జరిగిన ఫైనల్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 298 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫైనల్‌లో షఫాలీ వర్మ అత్యధికంగా 87 పరుగులు చేసి, రెండు వికెట్లు కూడా పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. దీప్తి శర్మ కూడా 58 పరుగులతో పాటు, 5 కీలక వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వాల్వార్ట్ 101 పరుగులు చేసినప్పటికీ జట్టును గెలిపించలేకపోయింది.



## టీమిండియా ప్లేయర్లపై కనక వర్షం..

ప్రపంచకప్‌ను గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెటర్లపై ప్రస్తుతం సన్మానాలు, నగదు పురస్కారాల వర్షం కురుస్తోంది. బీసీసీఐ ఏకంగా రూ.51 కోట్ల భారీ నగదు బహుమతిని జట్టుకు ప్రకటించింది. గతంతో పోలిస్తే మహిళా క్రికెటర్లకు ఇప్పుడు అత్యధిక స్థాయిలో పారితోషికం లభిస్తోంది. అయితే, ఈ భారీ మొత్తమంతా ఆటగాళ్లకు పూర్తిగా చేరుతుందా? లేక ఆదాయపు పన్ను, జీఎస్టీ రూపంలో కొంత కోత పడుతుందా? క్రికెటర్ల ఆదాయానికి సంబంధించి పన్ను నిబంధనలు ఎలా ఉన్నాయి? ఒక్కో కేటగిరీకి ఎంత పన్ను భారం పడుతుందో పూర్తి వివరాలు తెలుసుకుందాం.

క్రికెట్ ఆడే క్రీడాకారులు, క్రీడాకారిణులకు మ్యాచ్ ఫీజు, కాంట్రాక్టులు, నగదు బహుమతుల రూపంలో ఆదాయం వస్తుంది. ఈ ఆదాయంపై భారతీయ ఆదాయపు పన్ను నిబంధనలు వర్తిస్తాయి. క్రీడాకారులకు వచ్చే ఆదాయంపై వార్షికంగా వర్తించే ఆదాయపు పన్ను స్లాబ్ రేట్ల ప్రకారం పన్ను లెక్కింపు జరుగుతుంది. బీసీసీఐ లేదా ఐపీఎల్ వంటి సంస్థలు చెల్లించేటప్పుడే 10% నుంచి 30% వరకు టీడీఎస్?ను మినహాయించుకుంటాయి.

ప్లేయర్లు తమ వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్?ను దాఖలు చేసే సమయంలో ఇప్పటికే కట్ అయిన టీడీఎస్‌ను లెక్కించి, మిగిలిన పన్ను బాకీని చెల్లించాల్సి ఉంటుంది. క్రికెటర్ల ఆదాయం వివిధ రకాలుగా ఉంటుంది, వాటికి వేర్వేరు పన్ను నిబంధనలు వర్తిస్తాయి. బీసీసీఐ, ఐపీఎల్ నిర్వహించే మ్యాచ్‌లలో భారతీయ క్రికెటర్ల మ్యాచ్ ఫీజుపై 10% టీడీఎస్ కట్ చేస్తారు. ఐపీఎల్‌లో ఆడే విదేశీ క్రీడాకారులకైతే 20% టీడీఎస్‌ను మినహాయిస్తారు. దీనితో పాటు ఈ ఆదాయానికి 18% జీఎస్టీ కూడా వర్తిస్తుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ లేదా బీసీసీఐ ప్రకటించిన ప్రైజ్ మనీ వంటి వాటి నుంచి వచ్చే నగదుపై 30% టీడీఎస్ కట్ చేస్తారు. ఈ బహుమతి మొత్తానికి మాత్రం జీఎస్టీ వర్తించదు.

ప్లేయర్లు ప్రకటనలు, కోచింగ్, కామెంటరీ, టీవీ షోలు వంటి వాటి ద్వారా పొందే ఆదాయంపై 10% టీడీఎస్, 18% జీఎస్టీ వర్తిస్తాయి. ఉదాహరణకు, బీసీసీఐ ప్రకటించిన రూ.51 కోట్ల బహుమతిలో ఒక క్రీడాకారిణికి రూ.కోటి లభించింది అనుకుంటే, ఆమెకు పడే పన్ను భారం ఇలా ఉంటుంది. రూ.కోటి బహుమతిగా వస్తే, దీనిపై 30% టీడీఎస్ కట్ చేస్తారు. అంటే, ఆమెకు రూ.70 లక్షలు మాత్రమే అందుతుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..